Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org



# నైపుణ్యం పెంచుకునేందుకు బ్యాంకు రుణాలు

వివిధ రంగాల్లో పనిచేస్తున్నవారు తమ నైపుణ్యాలను అభివృద్ధి పరచుకునేందుకు కేంద్రప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. అదే నైపుణ్యాభివృద్ధి పథకం. దీని ప్రకారం అర్హత ఉన్న అభ్యర్థులు రుణం పొందేందుకు వీలుంటుంది. భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్‌బీఐ) సూచించిన బ్యాంకులు ఈ రుణాన్ని మంజూరు చేస్తాయి.

**అర్హత**

- పారిశ్రామిక శిక్షణ కేంద్రాలు, పాలిటెక్నిక్ సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎడ్యుకేషన్ బోర్డుల గుర్తింపు పొందిన శిక్షణా సంస్థలు, కేంద్ర నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్‌తో భాగస్వామ్యం కలిగిన శిక్షణా కేంద్రాలలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు ఈ రుణం పొందేందుకు అర్హులు.

**రుణ పరిధిలోకి వచ్చే ఖర్చులు**

- ట్యూషన్ / కోర్సు ఫీజు
- పరీక్ష రుసుము, గ్రంథాలయ రుసుము, ప్రయోగశాల రుసుము, కాషన్ డిపాజిట్, పుస్తకాల ఖర్చులు. ▸ పరిస్థితులను బట్టి వసతి కోసం అయ్యే ఖర్చులు
- కోర్సుకు అవసరమయ్యే ఇతర వస్తువుల ఖర్చులు

**రుణ మొత్తం**

- రూ. ఐదువేల నుంచి మొదలుకుని రూ. 1.50 లక్షల వరకు ఈ పథకం కింద రుణం మంజూరు చేస్తారు.
- ఈ తరహా రుణాలపై ఎటువంటి మార్జిన్ ఉండదు. అంటే మొత్తం రుణాన్ని బ్యాంకే మంజూరు చేస్తుంది. ▸ ఈ రుణాలకు ఎటువంటి పూచీకత్తు అవసరం లేదు.

**వడ్డీ, ఇతర రుసుములు**

బ్యాంకులను బట్టి రుణాలపై వసూలు చేసే వడ్డీ రేట్లలో స్వల్ప మార్పులు ఉండవచ్చు. ప్రస్తుతానికి వడ్డీరేట్లు 11-12 శాతం మధ్యలో ఉన్నాయి. ఈ రుణానికి ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేయరు.

**రుణ తిరిగి చెల్లింపు**

- రుణాలను తిరిగి చెల్లించేందుకు రుణ గ్రహీతలకు తగినంత గడువు ఇస్తారు. సంవత్సరం కోర్సులకు - కోర్సు పూర్తిచేసిన ఆరు నెలల లోపు, సంవత్సరం పైబడి కోర్సులకు - కోర్సు పూర్తిచేసిన 12 నెలల మారటోరియం పీరియడ్ ఉంటుంది. ఈ కాలంలో సాధారణ వడ్డీ వసూలు చేస్తారు.

**రుణ మొత్తాన్ని బట్టి చెల్లింపు గడువు నిర్ణయిస్తారు.**

- రూ.50 వేల వరకు - 3 సంవత్సరాలు.
- రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు - 5 సంవత్సరాలు.
- రూ. లక్ష పైన - 7 సంవత్సరాలు

**ముందస్తు చెల్లింపు**

- రుణ గ్రహీత ఎటువంటి ముందస్తు రుసుములు లేకుండా రుణాన్ని తిరిగి చెల్లించవచ్చు. ప్రమాదం/ మరణం/ వైకల్యం కారణంగా విద్యార్థి కోర్సు పూర్తి చేయలేకపోతే శిక్షణా సంస్థ నుంచి మిగిలిన శిక్షణా కాలానికి సంబంధించి సొమ్మును ప్రోరేటా రీయింబర్స్‌మెంట్ పద్ధతిలో వెనక్కి తీసుకునేందుకు ప్రయత్నించవచ్చు.
- అర్హత కలిగిన అభ్యర్థులకు పరిమితి మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయి. ఈ రుణంతో నైపుణ్యాన్ని అభివృద్ధిపరచుకుని సరైన ఉపాధిని పొందవచ్చు. కోర్సు ద్వారా స్వయం ఉపాధి / ఉద్యోగం పొందిన విద్యార్థులు వీలైనంత త్వరగా రుణాన్ని తీర్చివేస్తే మంచిది.

– ప్రసాదరెడ్డి

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org